# <u>పత్రికా ప్రకటన</u>

తేది.26.09.2017.

**<u>మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సెల్‌ఫోన్ దొంగిలించిన ఇద్దరు బాల నేరస్తుల అరెస్టు</u>**

**<u>వారి వద్దనుండి సుమారు రూ.20 వేలు విలువ చేసే సెల్‌ఫోన్ స్వాధీనం</u>**

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.26.09.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ గవర్నర్ పేట, పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజగోపాలా చారివీధి, జైహింద్ కాంప్లేక్స్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు బాలురను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ఇద్దరు నిందితులు మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలో, లయోలా కాలేజ్ వద్ద, వినాయక థియేటర్ సమీపంలో ఒకవ్యక్తి దగ్గర ఫోన్ మాట్లాడి ఇస్తానని అడిగి తీసుకుని అక్కడనుండి ఉడాయించినట్లు వెల్లడి కావడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించి వారి వద్ద నుండి రూ.20 వేలు విలువ చేసే అప్పో సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో విజయవాడ, లెనిన్ నగర్, బుడమేరు మధ్య కట్టకు చెందిన (18 సం॥లు), కలిగిన ఇద్దరు బాల నేరస్తులు చెడు వ్యసనాలకు అలవాటు పడి వ్యసనాలను తీర్చుకొను నిమిత్తం తేలికగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకుని ది.20.08.2017వ తేది రాత్రి సుమారు 7.00 గంటల సమయంలో మాచవరం పరిధి, లయోలా కాలేజ్ వద్ద, వినాయక థియేటర్ సమీపంలో వీరిద్దరు జువనైల్స్ వారికున్నటువంటి బైకుపై వెళ్ళి అక్కడ వున్నటు వంటి ఒకవ్యక్తి వద్దకు వెళ్లి ఫోన్ మాట్లాడిఇస్తానని అతని వద్ద సెల్‌ఫోన్‌ను తీసుకుని ఆ సెల్‌ఫోన్‌తొ అక్కడ నుండి బైకుపై ఉడాయించినట్లు వెల్లడి కావడంతో, వారిని అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి సుమారు రూ.20 వేలు విలువ చేసే అప్పో సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.26.09.2017న సి.సి.యస్. పోలీస్‌వారికి అందిన సమాచారం మేరకు విజయవాడ, రాజగోపాలా చారివీధి, జైహింద్ కాంప్లేక్స్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు బాలురను అదుపులోకి తీసుకుని విచారించి, వారి వద్దనుండి రూ.20 వేలు విలువ చేసే అప్పో సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --